బీజేపీ అంబర్‌పేట ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్

అంబర్‌పేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ అంబర్‌పేట డివిజన్ ప్రధానకార్యదర్శిగా పటేల్‌నగర్‌కు చెందిన కె.శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ డివిజన్ అధ్యక్షుడు నరేష్‌గౌడ్ మంగళవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ బీజేపీ అంబర్‌పేట డివిజన్‌లో బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తనను పదవికల్పించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ నేతలు లంకల దీపక్‌రెడ్డి, గౌతమ్‌రావు, నాగభూషణంచారి, యశ్వంత్, యాదకర్‌యాదవ్, వర్కాల శ్రీకాంత్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఓబీసీ మోర్చా గోల్నాక అధ్యక్షుడిగా ఈశ్వర్‌రావు

గోల్నాక, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఓబీసీ మోర్చా గోల్నాక డివిజన్ అధ్యక్షుడిగా తిరిగి రెండోసారి బొమ్మరాజు ఈశ్వర్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు పార్టీ డివిజన్ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్ ఈశ్వర్‌రావు నియామకాన్ని ప్రకటించారు.

వీధిదీపాల సమస్యను పరిష్కరించాలి: కార్పొరేటర్

అంబర్‌పేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట డివిజన్‌లో వీధిదీపాల సమస్యలు లేకుండా చూడాలని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అధికారులను కోరారు. మంగళవారం రాత్రి ఆయన చెన్నారెడ్డినగర్‌లో వెలగని వీధిదీపాలను పరిశీలించారు. సంబంధిత సిబ్బందిని పిలిపించి, వెంటనే మరమ్మతులు చేయించారు. కుంగిపోయిన మ్యాన్‌హోల్స్‌ను పరిశీలించి వాటికి కూడా మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీచేయాలి

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేయాలని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్‌కు అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు మంగళవారం వినతిపత్రం సమర్పించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నల్లకుంట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని పలు కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జీహెచ్ఎంసీ అధికారులు, కాంట్రాక్టర్లకు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి సూచించారు. ముఖ్యంగా డివిజన్‌లోని బస్తీలు, కాలనీల్లో చేపడుతున్న మంచినీరు, డ్రైనేజీ పైప్‌లైన్లు, సీసీ రోడ్ల అభివృద్ధి కార్యక్రమాల అమలులో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మంగళవారం డివిజన్‌లోని మధురానగర్‌లో జరుగుతున్న నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిలక్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు

నల్లకుంట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సారథ్యంలో నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగర్ బస్తీలో త్వరలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయని ద నేషనల్ అంబేడ్కర్ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల రవి తెలిపారు. మంగళవారం ఆయన హైదర్‌గూడలో విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో తమ బస్తీలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు విన్నవించడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఇటీవల తిలక్‌నగర్‌లో పాదయాత్ర చేసిన సమయంలో ఈ విషయం మరోమారు విజ్ఞప్తి చేశామన్నారు. దీంతో సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.

జోరుగా ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు

బర్కత్‌పుర, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఉధృతంగా కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి తెలిపారు. ఇప్పటివరకు 320 అడ్మిషన్లు వచ్చాయన్నారు. ఎంపీసీలో 87, బైపీసీలో 30, సీఈసీలో 181, హెచ్ఈసీలో 22 అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మీడియాల్లో విద్యార్థులు చేరవచ్చని తెలిపారు. 600 అడ్మిషన్లు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ప్రసాదరావు, గీతాబాయి, శ్రీనివాస్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అడ్మిషన్ దరఖాస్తులను అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవి

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): యాదవులు అన్ని రంగాల్లో మరింత రాణించాల్సిన అవసరం ఉందని మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనాయాదవ్ అన్నారు. టీపీసీసీ ప్రధానకార్యదర్శిగా నియమితులైన కల్పనాయాదవ్‌ను మంగళవారం తెలంగాణ యాదవ సేన రాష్ట్ర వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణయాదవ సేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుంటుకల్ల మల్లేష్‌యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నల్లకుంట ప్రధానకార్యదర్శుల నియామకం

నల్లకుంట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నల్లకుంట డివిజన్ ప్రధాన కార్యదర్శులుగా మల్లికార్జున్, ఎం.బి.కిషోర్‌కుమార్ నియమితులయ్యారు. వీరి నియామకాన్ని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, కార్పొరేటర్ యాకర అమృత, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్‌జోషి ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

- **టీపీసీసీ ప్రధానకార్యదర్శికి సన్మానం**



టీపీసీసీ ప్రధానకార్యదర్శిగా నియమితులైన జి.నాగభూషణంచారిని మాజీ ఎంపీ వి.హనుమంతరావు సమక్షంలో సత్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేపీ.మురళీకృష్ణ, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, లక్‌పతి యాదగిరిగౌడ్, తొలుపునూరి కృష్ణగౌడ్, సీహెచ్.మురళి, ధన్‌రాజ్‌యాదవ్ తదితరులు - బర్కత్‌పుర

రైలులో బంగారు ఆభరణాలు, నగదు చోరీ

బర్కత్‌పుర, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రైలులో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... అఫ్జల్‌గంజ్‌కు చెందిన భవానీసింగ్ భార్యతో కలిసి రాజస్థాన్‌లోని మోడ్రాన్ నుంచి కాచిగూడకు వస్తున్నాడు. నాందేడ్ రైల్వే స్టేషన్ సమీపంలో భార్య హ్యాండ్ బ్యాగ్‌ను దొంగలు తస్కరించారు. బ్యాగులో 10 గ్రాముల బంగారు చైన్, ఒక సెల్‌ఫోన్, 22 వేల నగదు ఉన్నాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మహిళ మృతి

పట్టాలుదాటుతుండగా రైలు ఢీకొని మహిళ మృతిచెందింది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన ఎర్రపాలెం చంది(59) నగరంలో కూలీపనిచేస్తూ బతుకుతోంది. మంగళవారం ఉప్పుగూడ, ఫలక్‌నామా రైల్వే స్టేషన్ల నడుమ పట్టాలుదాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పెంచిన బస్‌పాస్ చార్జీలను తగ్గించాలి

బస్‌భవన్ వద్ద బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ధర్నా

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ యాజమాన్యం పెంచిన బస్‌పాస్ చార్జీలను తగ్గించాలని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్‌పాస్ చార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బస్‌భవన్ ఎదుట ధర్నా, ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సమయంలో బస్ పాస్ చార్జీలను పెంచి విద్యార్థులపై ఆర్థికభారం మోపడం తగదన్నారు. పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకులు స్వామియాదవ్, సతీష్, జంగయ్య, శివ, రాజు నాయక్, మహిపాల్, శ్రీకాంత్, నాగేంద్రరావు, అవినాష్, రాహుల్, ప్రశాంత్, కిరణ్; నితిష్, సాయితేజ, పవన్ పాల్గొన్నారు.



బస్‌భవన్ ముందు ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ విద్యార్థులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

పేద విద్యార్థులపై పెనుభారం

అంబర్‌పేట, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): పెంచిన బస్‌పాసు చార్జీలను వెంటనే తగ్గించాలని అంబర్‌పేట బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పేద, బలహీన, బడుగువర్గాల వారికి గుదిబండగా టీజీఎస్‌ఆర్టీసీ చార్జీలను పెంచడం దారుణమన్నారు. ఎక్కువగా మధ్యతరగతి ప్రజలు బస్సుల్లో ప్రయాణం చేస్తారని అకస్మాత్తుగా రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం 25 శాతం చార్జీలను పెంచడం పేద విద్యార్థులపై పెనుభారం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదవిద్యార్థులు, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని పెంచిన బస్‌చార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.



సిద్ధార్థ ముదిరాజ్

పెంచిన బస్‌పాస్ చార్జీలు వెనక్కి తీసుకోవాలి

- టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్‌కు ఏబీవీపీ నేతల వినతి

హైదరాబాద్ సిటీ, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): పెంచిన బస్‌పాస్ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజా రవాణాలో కీలకమైన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్‌పాస్ చార్జీలు పెంచడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తోందని ఏబీవీపీ హైదరాబాద్ నగర కార్యదర్శి పృథ్వీతేజ అన్నారు. పెంచిన చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బస్‌భవన్‌లో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్‌కు ఏబీవీపీ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఫ్రీ బస్ కారణంగా సరిపడా బస్సులు లేక విద్యార్థులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఫుట్‌బోర్డు ప్రయాణాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు సరిపడా బస్సులు నడపడం చేతకానీ అధికారులు బస్‌పాస్ చార్జీలు పెంచడానికి ఎలా సిద్ధం అయ్యారని ప్రశ్నించారు. పెంచిన చార్జీలు తగ్గించకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఏబీవీపీ నేతలు

టీపీసీసీ కమిటీలో ముషీరాబాద్‌కు పెద్దపీట

ఇద్దరు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించిన టీపీసీసీ నూతన కమిటీలో ముషీరాబాద్ నియోజకవర్గానికి పెద్దపీట వేసింది. ఇద్దరు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులుగా ప్రకటించి, నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యం కల్పించింది. నూతన కమిటీలో గత కమిటీలో ఉపాధ్యక్షులుగా, ప్రొటోకాల్ కమిటీ కన్వీనర్‌గా పనిచేసిన సీనియర్ నాయకుడు సంగిశెట్టి జగదీశ్వర్‌రావుకు మరోసారి ఉపాధ్యక్ష పదవి ఇచ్చింది. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.సురేష్‌కుమార్‌కు కూడా ఉపాధ్యక్ష పదవి ఇచ్చింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా, గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జిగా పనిచేసిన సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరుడు జి.నాగభూషణం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. రాంనగర్ డివిజన్ నుంచి రెండుసార్లు కార్పొరేటర్‌గా పనిచేసిన సీనియర్ మహిళా నాయకురాలు, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ శిష్యురాలు ఆర్.కల్పనాయాదవ్ ఉపాధ్యక్షురాలిగా నియమితుయ్యారు. ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడిగా పనిచేసిన అచ్యుత రమేష్ బాబు కూడా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పటిష్ఠత కోసం పనిచేసిన తమ సేవలను గుర్తించి పదవులు కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



జి.నాగ భూషణం



సంగిశెట్టి జగదీశ్వర్‌రావు



ఆర్.కల్పనాయాదవ్



మంత్రి ప్రభాకర్‌తో అసోసియేషన్ ప్రతినిధులు

మంత్రి పొన్నంను కలిసిన 'మర్చంట్స్'

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్‌లో అధునాతన 9 అంతస్థుల భవన సముదాయ నిర్మాణం కోసం చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా తమకు ఖాళీ చేయడానికి మూడునెలల గడువు ఇవ్వాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ షాప్‌లవారు మంత్రి పొన్నంను మంగళవారం కలిసి, సమస్యను వివరించారు. చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి అశోక్‌కుమార్ మంగళవారం మధ్యాహ్నం చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్‌లో మాట్లాడారు. నాలుగు సంవత్సరాల్లో అధునాతన మున్సిపల్ కాంప్లెక్స్ రూపుదిద్దుకుంటుందని, అప్పటివరకు మీరు ప్రత్యామ్నాయమార్గాలు చూసుకుని షాప్‌లు ఖాళీ చేయాలని సూచించారన్నారు. బకాయిలు చెల్లిస్తేనే నూతన కాంప్లెక్స్‌లో ప్రాధాన్యం ఉంటుందని ఎస్టేట్ అధికారి స్పష్టం చేశారన్నారు.



నాగభూషణంను సత్కరిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ కృష్ణగౌడ్

పనిచేస్తే కాంగ్రెస్‌లో గుర్తింపు

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లభిస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జి.నాగభూషణంకు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దానం హాజరై ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్‌పతి యాదగిరి గౌడ్, వికస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కాలేరు సమీక్ష

గోల్నాక, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో జీహెచ్ఎంసీ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమీక్షించారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్న తీరును, ఇంకా ప్రారంభించాల్సిన పనులగురించి పూర్తిస్థాయిలో సమీక్షించారు. పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పనులలో ఎక్కడ ఎలాంటి జాప్యం జరగకుండా అధికారుల పనితీరు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

అర్హులకు రేషన్‌కార్డులు జారీచేయాలి

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్‌లోని పేదలు, అర్హులందరికీ వెంటనే రేషన్‌కార్డులు జారీ చేయాలని కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ పౌరసరఫరాల శాఖ సర్కిల్ 6 అసిస్టెంట్ సప్లయ్ ఆఫీసర్(ఏఎస్‌వో) దీప్తికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సివిల్ సప్లయ్ కార్యాలయంలో ఏఎస్‌వోను కార్పొరేటర్ కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ సీనియర్ సివిల్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత, చెకింగ్ ఇన్‌స్పెక్టర్ రెహమాన్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, ఆనంద్‌రావు, సాయికుమార్, రాజేందర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్ తెలిపారు. ఆలయ ఆధునికీకరణలో భాగంగా శ్రీరామనామంతో చేసిన వెండికొండ నమూనాను మంగళవారం సాయంత్రం ఆలయంలో ప్రదర్శించి మాట్లాడారు. ఆలయంలోని ఆంజనేయస్వామివారితోపాటు తలుపులు, దర్వాజ, గర్భాలయాన్ని వెండితో అలంకరిస్తున్నామన్నారు. ఆంజనేయస్వామికి రాజగోపురం, సుందరకాండ తాపరం, ఎలక్ట్రో గోల్డ్ ఆర్నమెంట్‌తో నాలుగువైపులా నిర్మిస్తామన్నారు. ఈవో మాచర్ల దేవనాథం, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తెలంగాణ జన సమితి ప్లీనరీ

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జన సమితి ప్లీనరీ సమావేశాలు ఈ నెల 11వ తేదీ బుధవారం గోషామహల్‌లో జరుగుతాయని టీజేఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎం.కోదండరాం, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పీఎల్.విశ్వేశ్వరరావు, సయ్యద్ బద్రుద్దీన్ తదితరులు హాజరవుతారని తెలిపారు. అన్ని జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని ఆయన తెలిపారు.

అలరించిన కళాకదంబం

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సింధు కళా సంధ్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి త్యాగరాయ గానసభలో జరిగిన కళా కదంబం కార్యక్రమం శ్రోతలను అలరించింది. ప్రముఖ గాయకులు, నటులు రవి పర్యవేక్షణలో తొలుత తెలుగు హిందీ సినీసంగీత విభావరి, అనంతరం ప్రేమ రుతువు నాటిక ప్రదర్శన, చివరగా స్వల్ప నిడివిలో శాస్త్రీయ నృత్యరూపక ప్రదర్శన ఆకట్టుకునేలా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా.ఓలేటి పార్వతీశం, సభ్యాధ్యక్షత వహించిన సత్యకళాభారతి నిర్వాహకులు, ప్రముఖ నటులు సత్యనారాయణలు మాట్లాడుతూ మన సమాజాన్ని ప్రతిబింబించే నాటకాలను బతికించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, నటులు, ప్రయోక్త హనుమంతరావు, ప్రముఖ సాహితీవేత్త డా.సంగనభట్ల నరసయ్య, బడుగుల రామారావు, మాధవి, పూజిత, బుర్రా మోహనకృష్ణ, శివరమ్య, పద్మావతి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నాటికలోని నటీనటులను సన్మానిస్తున్న అతిథులు

బోనాలకు అధిక నిధులు కేటాయించాలి

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాబోయే బోనాల పండగ నేపథ్యంలో అంబర్‌పేట శ్రీమహంకాళి దేవాలయానికి అధిక నిధులు కేటాయించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అంబర్‌పేట మహంకాళి కమిటీ వారు కోరారు. దీంతోపాటు ఆలయం వెనుక ఉన్న పోలీసు స్టేషన్ స్థలం ఆలయానికి అప్పగించాలని, అలాగే ఆలయానికి ముందు ఉన్న మసీదును తొలగించి, ముస్లింలకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలన్నారు. ఈ మేరకు అంబర్‌పేట మహంకాళి కమిటీ సలహాదారులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బి.మల్లికార్జున్, కార్యదర్శి సీ.హెచ్.సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి డి.కిషోర్, కోటం అనిల్‌కుమార్‌లు మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ నేపథ్యంలో సర్వీస్ రోడ్డును ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మంత్రి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.



మంత్రి కొండా సురేఖను కలిసిన అంబర్‌పేట మహంకాళి దేవాలయం ప్రతినిధులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ- 1 పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ వినోద్‌కుమార్ తెలిపారు. పోస్టాఫీస్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలోని జవహర్‌నగర్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, గోల్కొండ క్రాస్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10నుంచి 1 గంట వరకు, బాలాజీ ఇంద్రప్రస్థ పరిధిలోని జనప్రియ అబోడ్స్, వెయిట్స్ అండ్ మెజర్‌మెంట్స్ ఆఫీస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, గాంధీనగర్, దేవీచౌక్, మహత్మానగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రేపు సామాజిక స్పృహపై ప్రసంగాలు

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సామాజిక స్పృహ పెంపొందించే దిశగా వివిధ అంశాలపై ప్రముఖుల ప్రసంగ కార్యక్రమం ఈనెల 12న సాయంత్రం త్యాగరాయ గానసభలో రాగసప్తస్వరమ్, మానేపల్లి జ్యూయలర్స్ ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు వీఎస్ రాజ్యలక్ష్మి తెలిపారు. పద్మవీరపనేని, సర్వమంగళగౌరి, శరత్‌జ్యోత్స్నారాణి, పద్మావతి, జ్యోత్స్నారావ్, విజయ్‌భాస్కర్, రమ్యవలివేలు వివిధాంశాలపై ప్రసంగిస్తారన్నారు.

చేపల వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలి

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ గంగపుత్ర(బెస్త) చేపల వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలని ముషీరాబాద్ ఫిష్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులైన జిల్లా శ్రీకాంత్‌కు చిక్కడపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్‌బాబు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను చిక్కడపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్‌బాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్ జగదీశ్, ఎస్.శ్రీహరి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీనటుడు, ఏపీ లోని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం దోమలగూడలోని టీడీపీ నగర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లెల కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కట్ట రాములు, ఝాన్సీ, శ్రీనివాస్‌గౌడ్, ఎం.రాజు, భానుప్రకాష్, వీరబాబు, అనిల్, రామారావు, సాంబశివరావు, శేఖర్, శుక్రవేది, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణకు నడుం బిగించాలి

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మానవ మనుగడకు ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి విద్యార్థి నడుం బిగించాలని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ థీమ్ ప్లాస్టిక్ అంతంపై జరిగిన సెమినార్‌లో ఎంబీఏ విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్‌కుమార్, ప్రొఫెసర్ అప్పలయ్య అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సమానత్వం కోసం ఉద్యమించాలి: ఐద్వా

రాంనగర్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మహిళలు సమానత్వ సాధన కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర సీనియర్ నాయకురాలు టి.జ్యోతి సూచించారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐద్వా రాజకీయ శిక్షణా తరగతుల కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.డి.అబ్బాస్, నాయకులు జ్యోతి. ఆశాలత, సరళ, ప్రభావతి, రత్నమాల, మహేశ్వరి, శశికళ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గడ్డం వివేక్‌కు సన్మానం

రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి మంగళవారం రాత్రి నగరానికి వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మంత్రి వివేక్‌ను నేషనల్ అంబేడ్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలుకా రాజేష్ పూలబొకే ఇచ్చి సన్మానించారు. **- నల్లకుంట, ఆంధ్రజ్యోతి.**



సత్కారం

తెలంగాణ భవన్ ఇన్‌చార్జిగా నియమితులైన మాజీమంత్రి రావుల చంద్రశేఖర్‌ను మాజీ మంత్రి కేటీఆర్‌తో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- రాంనగర్, ఆంధ్రజ్యోతి**



ప్రజల్లో ఆధ్యాత్మికత పెంపొందించాలి

ముషీరాబాద్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కృషిచేయాలని బీఆర్‌ఎస్ ముషీరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు నందికంటి గోపాల్‌రావు అన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన గణేష్ టెంపుల్ నూతన పాలక మండలిని నందికంటి గోపాల్‌రావు తదితరులు శాలువాలు కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణేష్ టెంపుల్ దేవాలయానికి ప్రతిరోజు వందల సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ధర్మకర్తలు కృషిచేయాలన్నారు. అప్పుడే సమాజంలో గుర్తింపు ఆధరణ లభిస్తుందన్నారు.

సమాజ రుగ్మతలపై పోరాడిన వ్యక్తి కుసుమ ధర్మన్న

చిక్కడపల్లి, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): సమాజ రుగ్మతలపై అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప వ్యక్తి కుసుమ ధర్మన్న అని వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా మంగళవారం గానసభలో తొలి దళిత కవి, వ్యాసకర్త, ఉద్యమకారుడు కుసుమ ధర్మన్న యాదిలో కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ రాజ్యాంగనిర్మాత అంబేడ్కర్‌ను తెలుగువారికి పరిచయం చేసిన ధర్మన్న దళితుల విషయంలో రాజీలేని పోరాటాలు చేశారన్నారు. యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సినీనటుడు మాణిక్, గాయని గరిమెళ్ల సీత తదితరులు పాల్గొన్నారు.